గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి

శంకర్‌పల్లి, డిసెంబర్ 14 : గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మారెడ్డిగూడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో చాలా వరకు సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మ, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న తోటి మిత్రులు

ఆమనగల్లు, డిసెంబర్ 14 : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1998-1999 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు తోటి మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. మిత్రుడు రవికి ఇద్దరు పాపలు. ఒకరు చెవిటి మరొకరు మూగ కావడంతో వారికి ఆపరేషన్ ఖర్చుల కోసం తోటి స్నేహితులు రూ.36,800 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సయ్యద్ షరీఫ్, కోటి, నగేశ్, సురేశ్, సత్యం సింగ్ పాల్గొన్నారు.

నర్సరీల పనులను వేగవంతం చేయాలి

స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీవో మధుసూదనాచారి, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్, డిసెంబర్ 14 : గ్రామాల్లో నర్సరీల పనులను వేగవంతంగా చేపట్టాలని ఎంపీవో మధుసూదనాచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నర్సరీ ఏర్పాటుకు పల్లెప్రకృతి వనం ప్రాంగణంలోని స్థలాన్ని సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో 11 వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, నాయకులు రామచంద్రయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎస్ఐ రవి నాయక్

మంచాల, డిసెంబర్ 14 : మండల పరిధిలోని జాపాల గ్రామంలో గురువారం వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ శిబిరాన్ని ఎస్ఐ రవి నాయక్ ప్రారంభించారు. శిబిరంలో 50మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వహీదాబేగం, ఉపసర్పంచ్ మల్లప్ప, వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14 : జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా వచ్చే జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న యువత ఓటర్లుగా నమోదయ్యేలా కృషి చేయాలన్నారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించి జనవరి 6వ తేదీన డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించి జనవరి 22వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. వచ్చిన

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి

దరఖాస్తులను 2024 ఫిబ్రవరి 2వ తేదీ వరకు పరిశీలన పూర్తిచేసి 8న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించడం, తొలగించిన వాటి విషయంలో సమగ్రంగా ఇంటింటి సర్వే చేపట్టే పరిశీలన చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నాలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు

శంకర్‌పల్లి, డిసెంబర్ 14 : సహజసిద్ధంగా పారే నాలాలను కబ్జా చేస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని ఇరిగేషన్ డీఈ పరమేశ్వర్ హెచ్చరించారు. గురువారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో గల ఫతేపూర్ వార్డులో గల ముప్పా వెంచర్‌లో సహజ సిద్ధంగా నాలాను కబ్జా చేసి ప్రహరీ నిర్మిస్తుండటంతో స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో ఇరిగేషన్ డీఈ పరమేశ్వర్ గురువారం పనులను పరిశీలించి వాటిని నిలిపి వేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ, మండల పరిధిలో వాగులు, వంకలను కబ్జా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామ నక్షలో ఎలా ఉంటే వాగులు అలాగే ఉండాలన్నారు. వాగుకు ఇరువైపులా 9

వెంచర్ యాజమాన్యంతో మాట్లాడుతున్న ఇరిగేషన్ డీఈ పరమేశ్వర్

మీటర్లు ఖాళీగా ఉంచాలని, ప్రహరీలు నిర్మించవద్దన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాములు, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకంపై గ్రామసభ

మంచాల, డిసెంబర్ 14 : మంచాల గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం ఉపాధి హామీ పథకంపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకంలో రైతులకు ఉపయోగపడేలా పనులను గుర్తించాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, కూలీలు పాల్గొన్నారు.

గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ జగన్‌రెడ్డి

విధులకు వైద్యుడు డుమ్మా

- చికిత్స చేసిన చేవెళ్ల ఆస్పత్రి సూపరింటెండెంట్
- అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు
- చర్యలు తీసుకోవాలంటున్న రోగులు

ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న కుర్చీలు

చేవెళ్లటౌన్, డిసెంబర్ 14: చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సూరత్ గురువారం విధులకు హాజరు కాలేదు. ఉదయం 9 గంటలకు రావలసిన డాక్టర్ రాకపోవడంతో రోగులు పెద్ద సంఖ్యలో ఆస్పత్రిలోనే ఉన్నారు. విషయం తెలుసుకున్న సూపరింటెండెంట్ సోమశంకర్ అతడి స్థానంలో విధులు నిర్వహించారు. అప్పటికే ఆలస్యం కావడంతో కొంతమంది రోగులు వెనుదిరిగారు. ఈ విషయమై సూపరింటెండెంట్‌ను వివరణ కోరగా.. ముందస్తు అనుమతి తీసుకోకుండానే అతను విధులకు హాజరు కాలేదన్నారు. గతంలో కూడా పై విధంగానే జరిగిందని, ఆ సమయంలో ఉన్నతాధికారులు హెచ్చరించారని గుర్తు చేశారు. విధులకు హాజరుకాని వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని రోగులు కోరారు.

బస్సులను సక్రమంగా నడపాలి

- సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ కృపేశ్
- సమస్యలపై అధికారుల నిలదీత

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 14 : తాతల కాలం నాటి నుంచి గ్రామాలకు వస్తున్న బస్సులను ఆర్టీసీ అధికారులు రద్దు చేస్తుండటం సరికాదని, గ్రామాలకు బస్సుల సంఖ్యను పెంచాలని ఎంపీపీ కృపేశ్ అన్నారు. గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై చర్చించారు. అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ ఏర్పాటు చేసిన ప్రధాన రోడ్ల వెంట మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కోరారు. గ్రామాల్లో మిషన్‌భగీరథ పైపులైన్ పనుల కోసం రోడ్ల వెంట తీసిన

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృపేశ్

గోతులను వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటమ్మ, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.